రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



నవ్రచారంలో పదనిసలు

## నీతోనే మా బంధం
### ఓటేస్తే చేసేస్తాం బతుకు భద్రం



ఆమనగల్లు 9వ వార్డులో బిఆర్ఎస్ నేత గంప వెంకటేష్ చిరు వ్యాపారులను ఆకట్టుకునే ప్రయత్నంచేశారు. దుస్తులను ఇస్త్రీ చేసి రజకులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఓ దుకాణం వద్ద కొబ్బరి బొండాలు కొట్టి విక్రయించారు.

– ప్రభాతవార్త, ఆమనగల్లు

## కెమెరా పట్టి..క్లిక్ కొట్టి



ఆమనగల్లు రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల రోడ్ షోలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫొటోగ్రాఫర్ దగ్గర నుండి కెమెరా తీసుకుని సందడి చేశారు. ఎన్నికల రథంపై నుండి రెడీ.. వన్ టు త్రీ అన్నట్టు ఫొటోలు తీసి ఆకట్టుకున్నారు.

– ప్రభాతవార్త, ఆమనగల్లు



మహిళలతో ముచ్చటిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

## అమ్మా.. మా పాలన ఎలా ఉంది?

పథకాలు అందుతున్నాయా..
మీ ఎమ్మెల్యే బాగా పనిచేస్తున్నారా?
రచ్చబండలో మహిళలతో మంత్రి రాజనర్సింహ ముచ్చట్లు
స్థానిక పరిస్థితులపై ఆరా
షాద్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** అమ్మా.. బాగున్నారా.. మా పాలన ఎలా ఉంది.. పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఓటర్లను పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరపున ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం వద్ద రచ్చబండ ఏర్పాటు చేసి మహిళలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పలు వీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు. ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి మున్సిపాలిటీని చేతికి అందించాలని ఆయన ఓటర్లను కోరారు.

**పూల వర్షంతో ఘనస్వాగతం**

మంత్రి దామోదర రాజనసమ్మకు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అందెమోహన్, 15వ వార్డులో మరియా బేగంల తరపున ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ అభిమానులు మేడల మీద నుంచి పూల వర్షం కురిపించారు. భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు నృత్యాలతో, భజంత్రీలతో ఆయనకు స్వాగతం పలికారు.



ఆమనగల్లులో రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## 15 వార్డులలోనూ గెలిచి ఢిల్లీకి రండి

ఆమనగల్లును అభివృద్ధి చేస్తాం
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా

**ఆమనగల్లు, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎం పార్టీకి అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని కేంద్ర క్యాబినెట్ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వంలో ఉన్న పార్టీలతో జతకట్టి మజ్లిస్ పార్టీ అవకాశవాద రాజకీయాలతో పబ్బం గడుపుతున్నట్లు ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం మారిన ప్రజల తలరాతలు మాత్రం మారలేదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకే విధానాన్ని అనుసరించడం అందుకు కారణమని ఆయన విమర్శించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో బిజెపి ఇంఛార్జీ తల్లోజు ఆచారి అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల రోడ్ షో కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని వార్డులను కలుపుకుంటూ రోడ్ షో నిర్వహించగా కిషన్ రెడ్డి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో మిగతా 2లో



ప్రత్యేక అలంకరణలతో ఊరేగుతున్న అమ్మవారి రథం

## కోలాహలంగా ఎల్లమ్మ జాతర

రథోత్సవానికి పోటెత్తిన భక్తులు

**కొడంగల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** అమ్మా ఎల్లమ్మ తల్లీ చల్లగా చూడమ్మా అంటూ... బండెల ఎల్లమ్మ తల్లీ జాతరకు భక్త జనం పోటెత్తింది.కొరిన భక్తుల కొర్కెలు తీరుస్తు భక్తుల కొంగు బంగారంగా నిలుస్తున్న బండెల ఎల్లమ్మ తల్లీ రథోత్సవం శుక్రవారం అంగరంగ వైభంగా కొనసాగింది. కొడంగల్ పట్టణ శివారులో కొలువుదీరిన బండెల ఎల్లమ్మ తల్లీ జాతర ఉత్సవాలు శుక్రవారంతో మొదలై మూడు రోజుల పాటు కొనసాగుతాయి. వేసవి కాలం ఆరంభంలో నియోజకవర్గంలో మొదటి సారిగా జరిగే ఎల్లమ్మ తల్లీ జాతరకు భక్త జనం పోటేత్తింది. వ్యవసాయ పంటలు చేతికొచ్చే సమయంలో కొనసాగే ఎల్లమ్మ తల్లీ జాతర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి ఆలయం చుట్టు ప్రదక్షణలు చేయించారు.

ఈ సందర్భంగా భకు_లు పూనకంతో రథోత్సవం ముందు ఊగుతుండగా భక్తులు గవ్వల బండారంను చల్లుతు అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. అంతకుముందు ఉదయం మహిళలు తలపై బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి నైవేద్యాలతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

పంటలు బాగా పండి చల్లగా చూడాలంటు రైతులు అమ్మవారిని వేడుకోవడం అనవాయితీ. జాతర ఉత్సవాల్లో భాగంగా కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శనివారం రైతులు కాడెద్దుల బండ్లతో ఊరేగింపుగా వెళ్ళి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేయడంతో పాటు ఆదివారం అమ్మవారి పెరుగుబసంతం కార్యక్రమంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు.

## ఉత్తుత్తిగా శంకుస్థాపనలు చేసే సంస్కృతి నాకు లేదు..

ఇచ్చిన హామీలను దశలవారీ నెరవేరుస్తున్నాం
కాంగ్రెస్ ప్రభుత్వం వస్తూనే ఇందిరమ్మ రాజ్యం తెచ్చింది
పదేళ్ల తరువాత పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి
కారు, కమలానికి ఓటేస్తే వృథా ..
బిఆర్ఎస్, బిజెపివి చీకటి ఒప్పందాలే
ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**తాండూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** బిఆర్ఎస్, బిజెపిలు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు, కమలం గుర్తులకు ఓటువేస్తే వృథా అవుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని స్పష్టంచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం తాండూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత తాండూరు, గాంధీచౌక్ ప్రాంతాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లను ఏర్పాటు చేశారు. ఈ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల తరువాత పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. అదే స్థాయిలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కుతున్నాయని తెలిపారు. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, గత రెండేళ్ల పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తాండూరు మున్సిపాల్టీలో 36 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు మున్సిపాల్టీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల్లాగా ఉత్తుత్తి ప్రొసిడింగ్‌లు, శంకుస్థాపనలు చేసే సంస్కృతి తనకు లేదని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ దశల వారిగా తాండూరును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ఆయా వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.



పాత తాండూరు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

## నేడు సిఎం పర్యటన ఇలా..

నారాయణపూర్ శివారులో ప్రజాపాలన ప్రగతి బాట పేరిట బహిరంగ సభ
1 గంటకు హాజరు కానున్న రేవంత్
ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి శ్రీధర్



సిఎం సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి నియోజక వర్గం సిఎం పర్యటనలో భాగంగా పరిగి మండలం నారాయణపూర్ శివారులో ప్రజాపాలన ప్రగతి బాట పేరిట నిర్వహిస్తున్న బహిరంగ సభకు సిఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు హెలికాప్టర్ ద్వారా పరిగి సభా ప్రాంగణానికి సిఎం రేవంత్ రెడ్డి చేరుకుని బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌లు నారాయణపూర్ సభా ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్లపై సమీక్ష చేశారు.. వేదిక ఏర్పాట్లు, నిర్వహణ, బందోబస్తు తదితర అంశాలపై మంత్రి శ్రీధర్ బాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిగి నియోజక వర్గం, పరిసర ప్రాంతాల నుండి భారీగా జనం తరలి వస్తారని, పరిగి ప్రాంత ప్రజలనుద్దేశించి, ప్రణాళికలు,పథకాల అమలు పలు అంశాలపై సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిగి పర్యటన సంధర్భంగా పరిగి నియోజక వర్గం,పరిసర ప్రాంతాల కార్యకర్తలు, ప్రజలు బహిరంగ సభకు తరలిరావాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే పరిగి ప్రాంతంలో రూ.200 కోట్ల వరకు అభివృద్ధి పనులకు నిధులు తెచ్చుకున్నామని, మరిన్ని నిధుల కోసం సిఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.. సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పరిగి నుండి నాయరాపూర్ వరకు, సభా ప్రాంగణం దగ్గర పటిష్ట బందోబస్తును పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు.. సిఎం రానున్న నేపథ్యంలో భారీగా జనం వచ్చే అవకాశాలు ఉన్నాయని, అప్రమత్తంగా ఉంటూ అన్ని శాఖల అదికారులతో సమన్వయం ఉండాలని, లోటు పాట్లు రాకుండా చూసుకోవాలని అధికారులకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ , ఎస్పిలు ఆదేశాలిచ్చారు. దోమ నుండి సుల్తాన్ పూర్ మీదుగా పరిగికి వచ్చి, వెల్లే ప్రయాణికులు వయా బాస్పల్లి మీదుగా ప్రయాణం చేయాలని, నారాయణపూర్ శివారులో బహిరంగ సభ ఉన్నందున దారిని మల్లించామని , ప్రజలు సహకరించాలని పోలీసు అధికారులు ప్రకటన చేశారు.

**ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తు**
**కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పి స్నేహ మెహ్రా**

మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పి స్నేహ మెహ్రా, ఎఎస్ఎల్ అడిషనల్ ఎస్పి ప్రకాష్, ఎస్పి సయ్యద్ బాష, డిఎస్పి, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం ఏర్పాట్లపై సమీక్షించారు. నిర్వహణ పనులను పరిశీలించారు. పరిగి మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారు లో బహిరంగ సభలో సిఎం పాల్గొననున్న సందర్భంగా కలెక్టర్, ఎస్పిలు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సభా ప్రాంతాన్ని సందర్శించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, పలు సూచనలు చేశారు... హెలిప్యాడ్, వేదిక, భారీ కేడ్స్, వెహికిల్ పార్కింగ్, మొబైల్ టాయి లెట్స్ ఎల్ఇడి లైట్లు, తాగు నీరు తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్సులు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, బహిరంగ సభకు వచ్చే వాహనాల పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేసి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



ఏర్పాట్లను సమీక్షిస్తున్న కలెక్టర్, ఎస్పి

## లాల్‌గడిమలక్‌పేట్‌లో ఉద్రిక్తత

కాంగ్రెస్ ప్రచార రథం స్పీకర్లు తెంపేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు
సౌండ్ తగ్గించటం లేదని ఆగ్రహం
ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖరెడ్డి క్యాంపు ముందు డిసిసి చైర్మన్ ధర్నా
ఇరువర్గాల మధ్య పరస్పర ఘర్షణ



ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలను బయటకు రావాలని డిమాండ్ చేస్తూ గేట్ బయట ధర్నా చేస్తున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** అలియాబాద్ మున్సిపాల్టీలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో మున్సిపల్ ఎన్నికల విషయంలో రాజకీయంగా ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం మధ్యాహ్నం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య గొడవ, ధర్నాలు, మిగతా 2లో



వార్షిక విత్తన స్టాళ్లను సందర్శిస్తున్న కోదండరెడ్డి

## సాంప్రదాయ విత్తనాలపై కార్పొరేట్ కంపెనీల పెత్తనం వద్దు

రైతుల చేతుల్లోనే అజమాయషీ ఉండాలి
నిషేధిత విత్తనాలనూ సొమ్ము చేసుకుంటున్నారు
రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అంతరించి పోతున్న దేశీయ, సాంప్రదాయ విత్తనాలను కాపాడుకుంటూ, వాటి నిర్వహణను కంపెనీలు, కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీలోకి తీసుకు రావాలని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పిలుపు నిచ్చారు. నేడు బహుళ జాతి కంపెనీలు హైబ్రిడ్ విత్తన వ్యాపారంతో రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తున్నాయి అని సాంప్రదాయ విత్తనాలతోనే వాటికి చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాసుపల్లిలోని ఎర్త్ సెంటర్‌లో సెంటర్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ మూడు రోజుల పాటు నిర్వహిస్తోన్న తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగకు ముఖ్య అతిథి గాహాజరయ్యారు. ఈసందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలు దేశంలో వేల కోట్ల రూపాయలు సంపాదిస్తూ కూడా ఐటీ, మార్కెట్ ఫీజు మినహాయింపు పొందుతున్నాయన్నారు. ప్రభుత్వం నిషేధించిన విత్తనాలను కూడా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాయన్నారు. కలుపు మందులు చాలా విష పూరితమని, అయినా ఎరువుల దుకాణాలలో దొరకడం శోచనీయం అన్నారు. మనకు వనరులు, అవకాశం ఉన్నప్పటికీ సాంప్రదాయ విత్తనాలను పండించడం లేదన్నారు. ఇప్పటికయినా మేల్కొనకపోతే ఒక వంక వాతావరణ మార్పుల దుష్ప్రభావం, మరో వంక బహుళ జాతి కంపెనీల చేతిలో ఇబ్బందుల పాలవుతామని కోదండరెడ్డి హెచ్చరించారు. సాంప్రదాయ మిగతా 2లో

## విచారణ అంతా మొక్కుబడే..

రికవరీ కాని సొసైటీ మిల్లు స్కాం బిల్లు
ప్రైవేటు వ్యక్తుల అకౌంట్‌కు మనీ ట్రాన్స్‌ఫర్!
బలి పశువుగా కాంట్రాక్టర్
కేసు నమోదు చేసిన పోలీసులపై విమర్శలు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రైతులకు సహకారం అందించాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు అవినీతికి అడ్డాలుగా మారాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, ఏసీబీ అధికారుల దాడుల లేమి వల్ల రైతులను దోచుకుంటున్నారు. ఏళ్ల తరబడి తిష్టవేసిన కొంతమంది సిబ్బంది, ప్రజాప్రతినిధులు రాబంధులుగా మారారు. యాలాల పీఏసీఎస్‌లో జరిగిన అక్రమాలు ప్రస్తుతం చర్చనీయంగా మారింది. రైస్‌మిల్లు నిర్మాణంలో రూ.అరకోటి పక్కదారి పట్టించారని తేల్చి చెప్పిన ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణను ముందుకు సాగనివ్వడం లేదు. ఆరు మాసలైనా స్వాహా నిధులను రికవరీ చేయలేకపోయారు. ఈ వ్యవహారంలో సూత్రధారులను తప్పించే ప్రయత్నంలో అనేక తప్పిదాలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

రెండేళ్ల క్రితం జిల్లాలో 11 పీఏసీఎస్‌లను ఎంపిక చేసి గోదాములు, రైస్‌మిల్లుల నిర్మాణానికి నాబార్డు నిధులు అందజేసింది. ఒక్కో నిర్మాణానికి రూ.2.50 కోట్లను కేటాయించింది. నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును పలుచోట్ల అరకొర నిర్మించారు. మితిమీరిన రాజకీయ జోక్యం వల్ల పనులు అక్రమాలకు ఆస్కారం ఏర్పడింది. యాలాల మండలం దౌలాపూర్ రైస్‌మిల్లు పనుల్లో పలు అక్రమాలు జరిగాయి. పల్లా నిర్మాణ సంస్థకు అప్పగించిన పనులలో రూ.1.50 కోట్ల విలువైన పనులు పూర్తి చేశారు. అందుకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు రికార్డులు కూడా పూర్తి చేశారు. సదరు కాంట్రాక్టర్‌కు రూ.1.50 కోట్లను జిల్లా సహకార బ్యాంకు ద్వారా చెక్కుల రూపేణా చెల్లింపులు పూర్తి చేశారు. అయితే, సహకార బ్యాంకు నుంచి రూ.2 కోట్లను విడుదల చేశారు. ఇంకా ఈ పనులలో రైస్‌మిల్లుకు యంత్రాలను అమర్చాల్సి ఉన్నది. కానీ కాంట్రాక్టర్ తాము చేపట్టిన పనులకు బిల్లులు రావడంతో అంతటితో పనులు నిలిపివేశారు. రూ.2 కోట్లలో కాంట్రాక్టర్‌కు కోటిన్నర రూపాయలు చెల్లించగా మిగిలిన అర కోటి రూపాయలను ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేయించారని తెలిసింది. అయితే, యంత్రాలను అమర్చాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పై ఉందని పీఏసీఎస్ పాలకవర్గం స్పష్టం చేసింది. తనకు రావాల్సిన బిల్లులు వచ్చినందున మిగిలిన పని చేయడం సాధ్యం కాదని కాంట్రాక్టర్ స్పష్టం చేశారు. అప్పటికే అర కోటి రూపాయలు ఇతరుల ఖాతాల్లోకి మళ్లించడంతో పాలకవర్గం ఇరకాటంలో పడిపోయింది. పక్కదారి పట్టించిన అర కోటి రూపాయలను మిగతా 2లో

## ఢిల్లీకి రండి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు కుటుంబ పాలనను అనుసరిస్తున్నాయని, కల్వకుంట్ల కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చుకున్న కెసిఆర్ నిరుద్యోగులకు మాత్రం నియామకాలను చేపట్ట లేకపోయారని దుయ్యబట్టారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను బానిసలు గా మార్చేందుకు కుట్రలు చేశారని విమర్శించారు. సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కి అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క ఎన్నికల హామీ నెరవేర్చలేకపోయిం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన దుర్మార్గంగా ఉందని, రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోకుండా అసమర్థ పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని హితవు పలికారు. దేశ రక్షణ, దేశాభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని కేంద్రమంత్రి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టి దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు అన్నారు. పట్టణాలతో పాటు గ్రామాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఆమనగల్లు మున్సిపాలిటీలో 15 వార్డు లను గెలిపించుకుని కౌన్సిలర్లను ఢిల్లీకి తీసుకువస్తే ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి కి తోడ్పాటునందిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిజెపి నేత ఆచారికి సూచించడంతో ప్రజలు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు బిఆర్ఎస్ పార్టీ మరోసారి ప్రజలను మోసగించేందుకు కుట్రలకు తెరలేపిందని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. రెండేళ్ల పాలనలో ఆమనగల్లు మున్సిపాలిటీ పై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఘాటుగా విమర్శించారు. గత బిజెపి పాలనలో ఎక్కడా లేని విధంగా మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక వసతులు అండర్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించినట్లు ఆచారి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు కండే హరిప్రసాద్, మండల అధ్యక్షుడు కేకే శ్రీను, మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, నాయకులు చెక్కల లక్ష్మణ్, గోరటి నరసింహ, భీమనపల్లి దుర్గయ్య తదితరులు ఉన్నారు.

ప్రచారంలో పాల్గొన్న ఈగ వెంకట్రాంరెడ్డి

## బిఆర్ఎస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** వేగంగా ప్రచారం చేస్తూ.. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో స్పీడును పెంచి మెరుపుతీగలా దూసుకు పోతున్నారు ఈగ వెంకట్రామిరెడ్డి. 23వ వార్డు బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న ఈ నేతకు గతంలో కూడా కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవం ఉండడంతో ప్రత్యర్థులకు అంతుచిక్కని వ్యూహాలతో ముందడుగు వేస్తున్నారు. బిఆర్ఎస్ హయాంలోనే షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని, తనకు అవకాశం ఇస్తే వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలబెడతానని హామీ ఇచ్చారు.



## విచారణ అంతా మొక్కుబడే..

(మొదటి పేజీ తరువాయి)

ఎవరెవరికి పంపకాలు చేశారో తేలాల్సి ఉన్నది. ఈ అక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్, సీఈవో బాధ్యత వహించాలని పలువురు సభ్యులు, విపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం బయట పడటంతో అనూహ్యంగా పాలకవర్గం పోలీసులను ఆశ్రయించడం గమనార్హం.

ఈ వ్యవహారంపై సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సీఈవో వేణు నిరుడు సెప్టెంబరులో యాలాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యంత్రాలు అమర్చకుండా బిల్లు స్వాహా చేశారంటూ పల్లా సంస్థ యజమాని విజయభాస్కర్‌రెడ్డి నుంచి రికవరీ చేయాలంటూ ఆశ్రయించారు. ఎస్సై విఠల్‌రెడ్డి సదరు నిర్మాణ సంస్థ యజమానిపై చీటింగ్ కేసు నమోదు చేయడం, ఆయనను పిలిపించి వార్నింగ్ ఇవ్వడం వెనువెంటనే జరిగిపోయాయి. నాలుగు నెలల్లో యంత్రాల డబ్బు వాపసు ఇవ్వాలని, లేకుండా రిమాండ్ తరలిస్తామని హెచ్చరించారు. అప్పటి డీఎస్పీ బాలకృష్ణారెడ్డి కూడా సదరు కాంట్రాక్టర్‌ను పిలిపించి మాట్లాడారు. పోలీసులు ఇచ్చిన గడువు ముగిసిపోయింది. డీఎస్పీ బదిలీపై వెళ్లిపోయారు. ఎస్సై విఠల్‌రెడ్డి ఇంకా యాలాల ఠాణాలోనే పని చేస్తున్నా కేసు ఎందుకు ముం దుకు సాగడం లేదని సర్వత్రా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

**ఇప్పటి వరకు ఎందుకు రికవరీ చేయలేదంటే..**

పల్లా నిర్మాణ సంస్థ చేపట్టిన పనులకు సరిపడా బిల్లులు రికార్డు చేశారు. దానికి సరిపడా రూ.1.50కోట్లను సంస్థకు చెక్కులు అందజేశారు. కానీ యంత్రాల కోసం అరకోటి రూపాయలను మాత్రం కాంట్రాక్టర్ ఖాతాలో జమ చేయలేదని తెలిసింది. ఆ డబ్బును యాలాల మండలానికి చెందిన ఓ అజ్ఞాత వ్యక్తి ఖాతాలోకి మళ్లించారని విశ్వసనీయవర్గాల సమాచారం. అప్పటికే కాంట్రాక్టర్లను వేధింపులకు గురి చేసిన కొంతమంది వ్యక్తులు అదనపు పనులు తాను చేయలేనని తేల్చి చెప్పారు. పోలీసుల ద్వారా ఒత్తిడి చేయాలని యత్నించిన పాలకవర్గం బొక్కబోర్లా పడింది. చేపట్టిన పనులకు ఇంజనీర్లు ఎంబీ రికార్డు చేసిన మొత్తాన్నే కాంట్రాక్టర్ ఖాతాలో వేశారు. మిగిలిన అరకోటి రూపాయలు పక్కదారి పట్టాయని తెలుసుకున్న పోలీసులు నాలిక కరుచుకున్నారు. చేసేదేమీ లేక ఎఫ్ఐఆర్ నమోదు చేసి వదిలేశారు. ప్రస్తుతం అజ్ఞాత వ్యక్తుల ఖాతాలోకి వెళ్లిన అర కోటి రూపాయలను రికవరీ చేయాల్సిన బాధ్యత సహకారశాఖ ఉన్నతాధికారులపై ఉంది. అందుకు పోలీసులు కూడా పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టాలి. ఈ మొత్తం వ్యవహారం బయటపడకుండా అంతా జాగ్రత్త పడుతున్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ

## కలుషితమవుతున్న మంచినీరు

**ధారూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో మిషన్ భగీరథ అధికారుల తీరు ప్రజల పాలిట శాపంగా మారింది. గత కొన్ని రోజులుగా గ్రామంలోని భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నా, సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ప్రతి గ్రామాన్ని సందర్శించి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, నాగారంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రభుత్వ ఆదేశాల ు బేఖాతరు చేస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యల ు గాలికొదిలేశారు. పైపులైన్ లీకేజీ కారణంగా వేల లీటర్ల మంచినీరు వృధాగా రోడ్లపైకి చేరుతోంది. దీంతో రోడ్డంతా బురదమయంగా మారి వాహనదారులు స్కిడ్ అయి కిందపడే అవకాశాలు ఉన్నాయి. అటు నీటి సరఫరా నిలిచిపోయిన సమయంలో, బయట పేరుకుపోయిన మురుగునీరు మళ్లీ అదే లీకేజీల ద్వారా పైపులైన్లోకి వెళ్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల కలుషిత నీరు సరఫరా అయి గ్రామమంతా అంటు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఈ దుస్థితిపై గ్రామ సర్పంచ్ నిరటి లక్ష్మి శ్రీనివాస్ పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు, లైన్ మెన్ కు ఫోన్ చేసినా, నేరుగా అధికారుల్లో ఇసుమంతైనా చలనం లేకపోవడం శోచనీయం.



మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో రోడ్డు ప్రవహిస్తున్న మంచినీరు

అధికారుల అలసత్వం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత వారిదేనని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమతులు చేయాలని సర్పంచ్, గ్రామస్తులు కోరుతున్నారు.



వాగ్వివాదం చేసుకుంటున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

## లాల్‌గడిమలక్‌పేటలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

దాడులు, పరస్పరంగా వాగ్వివాదాలు, తోపులాటలు చోటు చేసుకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం..శుక్రవారం లాల్‌గడిమలక్‌పేట్‌లోని మాజీ సర్పంచ్ సి.శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి నివాసంలో మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికలపై సమీక్షించటానికి హాజరయ్యారు. అదే సమయంలో వారు ఉన్న ఇంటి గేట్ ముందు కాంగ్రెస్ పార్టీ ప్రచార రథం ఆగి ఉంది. భారీ సౌండ్ పెట్టటంతో తగ్గించాలని, అక్కడి నుంచి వెళ్లిపోవాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఆ వాహనం డ్రైవర్ వారి మాట వినకపోవడంతో బిఆర్ఎస్ నాయకులు ప్రచార రథం మైక్‌సౌండ్ సిస్టమ్ వైర్లు తెంపివేశారని తెలిసింది. ఈ నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిలు ఉన్న శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి చేరుకుని గేట్ వద్ద ధర్నా చేశారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. పరస్పరం దాడులు చేసుకోవటంతో ఇరుపార్టీల వారికి స్వలంన గాయాలు అయినట్లు తెలిపారు.

అయితే దీనిపై మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందిస్తూ తాను బిఆర్ఎస్ అభ్యర్థులతో మాట్లాడుతున్న సమయంలో కాంగ్రెస్ ప్రచార రథం మైక్ సౌండ్ చిన్నగా పెట్టమని, లేకుంటే ఇక్కడి నుంచి వెళ్లాలని బిఆర్ఎస్ నాయకులు వెళ్లితే డ్రైవర్ స్పందించకపోతే వైర్లు కట్ చేశారని దీంతో కాంగ్రెస్ నాయకులు, డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ పార్టీ నాయకులతో కలిసి దాడికి పాల్పడ్డారని, గన్‌మెన్లు డోర్ వద్ద లేకుంటే తమపై కూడ దాడి చేసేవారని ఆరోపించారు. దీనికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రచార రథం మైక్ సౌండ్‌సిస్టమ్ బిఆర్ఎస్ నాయకులు కట్ చేయటంతో పాటు డ్రైవర్‌పైన, ఆపరేటర్‌పై దాడి చేశారని, మూడు రోజుల నుంచి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి అడ్డుపడుతున్నారని లేదని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. తాను ఎవరిపై దాడి చేయలేదని, నాయకులు కార్యకర్తలు తోపులాట జరిగినట్లు, కాంగ్రెస్ మహిళ నాయకురాలును వారు కొట్టారని ఆరోపించారు. బిఆర్ఎస్‌లో స్థానికేతరులు రౌడీలు వచ్చి ఉన్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయగా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేసి దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ధర్నా చేసి డిమాండ్ చేశారు. అయితే ఇరు వర్గాల వారు జీనోమ్‌వ్యాలీ పోలీసులకు ఫిర్యాదులు చేయటంతో పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం. అయితే ముందుగానే లాల్‌గడిమలక్‌పేట్‌లో జరిగిన ఈ సంఘటన సమాచారం అందుకున్న జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గురువయ్య పోలీసు బందోబస్తుతో చేరుకోవటం, ఆ తరువాత పరిస్థితి విషమించటంతో అదనపు పోలీసుబందోబస్తును ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సంఘటన సమాచారం అందుకున్న కుత్బుల్లాపూర్ జోన్ అదనపు డిసిపి పురుషోత్తం, మేడ్చల్ ఎసిపి శంకర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎసిపి బాలగింగిరెడ్డిలు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఉన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డిని, రాజశేఖర్‌రెడ్డిలను పరిస్థితిని అదుపులోకి తెచ్చిన తరువాతనే బయటకు పంపారు. అయితే ఎమ్మెల్యేలు బయటకు రాకుండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మజీద్ రోడ్డు కొంత ఉండటంతో, గ్రామంలో భారీ ఎత్తున పోలీసు బలగాలను ఏర్పాటు చేసి కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులను పంపించారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లాల్‌గడిమలక్‌పేట్‌లో ప్రశాంతంగ ఎన్నికల ప్రచారం చేసుకునేలా చూడాలి

..స్థానికేతరులు వచ్చి గ్రామంలో ప్రచారానికి ఇబ్బందులు కల్గించటం దారుణం

..మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు మామిండ్ల అశోక్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** లాల్‌గడిమలక్‌పేట్‌లో ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారం చేసుకునేలా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రశాంతంగ ఉండే గ్రామంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ వారు ఉద్రిక్తత పరిస్థితికి చేర్చారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు మామిండ్ల అశోక్ తెలిపారు. శుక్రవారం ఆయన లాల్‌గడిమలక్‌పేట్‌లో మాట్లాడుతూ లాల్‌గడిమలక్‌పేట్‌లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల వారు అభ్యర్థుల ద్వారా డబ్బులు,మద్యం పంపిణీ చేసేలా ప్రణాళికలు, ఏర్పాట్లు చర్చలు జరుగుతున్న నేపథ్యంలోనే ఈ సంఘటనలకు దారి తీసిందని, ప్రచార వాహనాలు కూడ ప్రత్యర్థుల ఇళ్ల ముందు పెట్టటం దారుణమని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎవరైనా ఎన్నికల ప్రచారంలో నిబంధనలు పాటిస్తే బాగుంటుందని, ఎదుటి పార్టీ వారికి ఇబ్బంది కల్గించకుండ ఉండాలన్నారు. ఇకనైనా లాల్‌గడిమలక్‌పేట్‌లో పార్టీల వారు ప్రశాంతంగ ప్రచారం చేసుకునే వాతావరణంను కల్పించాలని బిజెపి అభ్యర్థి ఎం.రోజారాణిఅశోక్ కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** విద్యుత్ సరఫరా మెరుగు పరిచే పనులు, కరెంట్ తీగల కింద చెట్లకొమ్మలు తొలగిస్తున్న కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి అంకుశాపూర్ ఫీడర్ పరిధిలోని అంకు శాపూర్, వ్యవసాయ కనెక్షన్లు, అవుషాపూర్ వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి మాధారం ఎజిఎల్ ఫీడర్ పరిధిలోని మాదారం, వ్యవసాయ కనెక్షన్లకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఈ సూచించారు.



ప్రచారంలో పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డి

## బిజెపితోనే పారదర్శక పాలన

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** రాచరిక వారసత్వ పాలనను అంతమొందించి నూతన యువ నాయకులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. 24వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండోజు వకులాదేవికి మద్దతుగా ఆయన 24వ వార్డులో గల్లీ గల్లీ తిరిగి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సనాతన హిందూ ధర్మ పరిరక్షణతో పాటు అభివృద్ధి, పారదర్శక పాలన కోసం భారతీయ జనతా పార్టీని ఆదరించి బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. 24వ వార్డు అభివృద్ధికి యువ నాయకత్వమే సరైన మార్గమని పేర్కొన్నారు.

సాంప్రదాయ విత్తనాలపై

## కార్పొరేట్ కంపెనీల పెత్తనం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

విత్తనాల వినియోగానికి, రైతుల హక్కులు కాపాడడానికి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.అనంతరం విత్తన స్టాళ్లను ఆయన ప్రారంభించి సందర్శించారు.ఈకార్యక్రమంలో సిజిఆర్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ ఆహారం లోనే ఆరోగ్యం ఉందని, దురదృష్టవశాత్తు ఆ ఆహారం కల్తీ అయ్యిందన్నారు. రాబోయే తరాల కోసం సాంప్రదాయ విత్తనాలను రక్షి ద్దామని పిలుపు నిచ్చారు.
ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ మానవ సమాజానికి రైతు చేస్తున్న సేవలో విత్తన పండుగ కూడా ఒకటని అన్నారు. గత ఏడాది నిర్వహించిన విత్తన పండుగ లో 50 స్టాళ్ల ఏర్పాటు చేయగా, ఈసారి 75 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఆహార వ్యవస్థ లో తీవ్ర మైన మార్పులు వచ్చి ప్రపంచ వ్యాప్తంగా జన్యు సంపద ప్రమాదంలో పడిందని, వాటిని కాపాడటమే విత్తన పండుగ ప్రధాన ఉద్దేశ మని పర్యావరణ వేత్త, కార్యక్రమ కన్వీనర్ దొంతి నర్సింహారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యుడు గోపాల్ రెడ్డి, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ కన్వీనర్ జాకోబ్, జిల్లా అటవీ శాఖాధికారి రోహిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## లాల్‌గడిమలక్‌పేట్‌లో మద్యం బాటిళ్ల పట్టివేత

..మున్సిపల్ ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం

ఫోటోవార్త..6ఎస్‌హెచ్‌పిటి5.లాల్‌గడిమలక్‌పేట్‌లోని ఎ.అరవింద్‌రెడ్డి నివాసంలో మద్యం బాటిళ్లను పట్టుకున్న ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఫిబ్రవరి 6,ప్రభాతవార్త

అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో ఎ.అరవిందరెడ్డి నివాసంలో అక్రమంగ నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను మున్సిపల్ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేసి పట్టుకున్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాల్టీలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పర్యటించింది. మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పోరేషన్ల సాధారణ ఎన్నికల-2026నేపథ్యంలో మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్ మున్సిపాల్టీ లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో ఎ.అరవిందరెడ్డి నివాసంలో మద్యం బాటిళ్ల 6.75లీటర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఆ తరువాత ఆ మద్యం బాటిల్స్‌ను జీనోమ్‌వ్యాలీ పోలీసులకు ఆఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీలు నిర్వహించిన బృందంలో ఉన్న టీమ్ శామీర్‌పేట మండల డిప్యూటీ తహసీల్దార్ సంయుక్త, ఆర్ఐ రాఘవ్, జీనోమ్‌వ్యాలీ ఎఎస్ఐ డి.వెంకటేశ, సిబ్బంది ఉన్నారు.

## ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికలు..పోలింగ్

..13న కౌంటింగ్..ఆ రెండు రోజుల్లో మద్యం,కల్లు దుఖాణాల బంద్

..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాల్టీలు అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్‌లలో ఎన్నికలు జరుగుతున్నందున ఈ నెల 11న మున్సిపాల్టీల్లో పోలింగ్, 13న కౌంటింగ్ జరుగుతుందని ఆయా రోజుల్లో మద్యం,కల్లు దుఖాణాలు మూసివేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. పోలింగ్‌కు 48గంటల ముందే ఎన్నికల ప్రచారం ముగించాలని, ఆయా ప్రాంతాల్లో మద్యం, కల్లుదుఖాణాలు బంద్ చేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని యాజమాన్యాలను కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘన, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ఉండేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.




మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

..11న పోలింగ్ రోజున ఆయా మున్సిపాల్టీల్లో ఓటు హక్కును వినియోగించుకోవటానికి ఓటర్ల కోసం స్థానిక సెలవు దినంగా ప్రకటించినట్లు కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, ధుఖాణాలు, కర్మాగారాల పనిచేసే సిబ్బందికి తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి చట్టం ప్రకారం సెలవు ఇవ్వటం, వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని యాజమాన్యాలకు సూచించారు.

నేటి నుంచి పీర్జాదీగూడలో

## హైవే ట్రాఫిక్ మళ్లింపు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్-భూపాలపట్నం జాతీయరహదారి (163)పై పీర్జాదీగూడ వద్ద వంతెన పిల్లర్ నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా ఈనెల 7 నుంచి 26 వరకు ట్రాఫిక్‌ను మళ్లించినట్లు ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై.రవీందర్ తెలిపారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ ట్రాఫిక్-2 డీసీపీ వి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా జాతీయరహదారిపై పీర్జాదీగూడ కమాన్ వద్ద వంతెన పిల్లర్ నిర్మాణ పనులు చేపడుతున్నందున ఘట్‌కేసర్ నుంచి ఉప్పల్ వైపుకు వెళ్లే వాహనదారులు డెకత్లాన్ పక్కనుంచి ఎడమవైపుకుకి వెళ్లి అక్కడి నుంచి సేక్రేడ్ హర్ట్‌స్కూల్ ముందు నుంచి పీర్జాదీగూడ మెయిన్‌రోడ్ వద్ద కుడి వైపుకు తీసుకొని ఉప్పల్ వైపుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈనెల 7 నుంచి 26 వరకు ఈట్రాఫిక్ మళ్లింపు అమలులో ఉంటుందని, వాహనదారులు గమనించి పోలీసులకు సహకరించాలని సీఐ రవీందర్ కోరారు.



మాట్లాడుతున్న బిజెపి నేత శ్రీవర్ధన్ రెడ్డి

## ఎంఐఎం బెదిరింపులకు భయపడం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ఎంఐఎం నాయకులు బిజెపి అభ్యర్థులు, కార్యకర్తలు, స్థానిక ఓటర్లను బెదిరిస్తున్నారని బిజెపి రాష్ట్ర నేత శ్రీవర్ధన్ రెడ్డి ఆరోపించారు. బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసోజు శివాకు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ బిజెపిపై పై మత పరమైన ఆరోపణలు చేయడం విడ్డూరమని, అదే కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం వంటి మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకొని షాద్‌నగర్‌లో ఎన్నికల బరిలో నిలుస్తోందని విమర్శించారు. బిజెపి సిద్ధాంతం కులాలకు, మతాలకు అతీతంగా చివరి వ్యక్తి వరకు అభివృద్ధిని చేర్చే అంత్యోదయ భావనపై ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. అందే బాబయ్య మాట్లాడుతూ, ఒకప్పుడు జానంపేటగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఫరూక్‌నగర్‌గా మార్చడంతో అన్ని వర్గాల ప్రజలు ఇక్కడి నుంచి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి మద్దతు లేకపోవడమే ఎంఐఎం బెదిరింపు రాజకీయాలకు కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండు గేరి బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, బీజేపీకి ఓటు వేసి కాసోజు శివాను గెలిపిస్తామని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డికి భరోసా ఇచ్చారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## కారు దిగారు.. చెయ్యి కలిపారు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** గులాబీ దళానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి సమక్షంలో కారు దిగి చేయి గుర్తుతో చేయి కలిపారు. పట్టణంలోని జానంపేట ప్రాంతానికి చెందిన 14, 15 వార్డులలో శుక్రవారం దృశ్యమిది. మండల కేంద్రంలోని నేతాజీ చౌక్ వద్ద భారీ ఎత్తున హాజరైన జనం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ప్రధాన రహదారి క్రిక్కిరిసింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి కండువాలు కప్పి వారందరినీ పార్టీ లోకి ఆహ్వానించారు.

బిఆర్ఎస్‌లో చేరిన రాజేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు కృష్ణ తదిరులు

## కాంగ్రెస్‌కు రాజేందర్‌రెడ్డి అనుచరులు రాజీనామా

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికలవేళ చటాన్ పల్లి కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నేత రాజేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు కృష్ణతోపాటు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి కారు పార్టీలో చేరారు. శుక్రవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే



వై. అంజయ్య యాదవ్ సమక్షంలో కృష్ణ తోపాటు స్థానికనేతలు బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, స్థానిక నాయకత్వ విధానాలు నచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కృష్ణ తెలిపారు. మూడు, నాలుగు వార్డుల కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన నేతలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగడుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నేతలు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, స్థానిక నేతలు పాండురంగారెడ్డి, అశోక్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

## ఇర్ఫాన్ ఖాన్‌కు ఛాన్స్ ఇవ్వండి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** భాయ్ సాబ్ కాంగ్రెస్ కో జితావో.. ఆప్ కా ఇర్ఫాన్ భాయ్ ఆగయా హమ్ ఆప్ లోగాంకే సాత్ కాంగ్రెస్ హై అంటూ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పట్టణంలోని ఒకటో వార్డులో ప్రచారం నిర్వహించారు. మైనార్టీ సోదరులను ప్రత్యేకంగా కలుసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇర్ఫాన్ ఖాన్ గెలుపుకై మొదటి వార్డులో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనార్టీల వార్డు పూర్తిస్థాయిలో గత పాలకుల పుణ్యమా అని అభివృద్ధి జరగలేదని వార్డు పరిధిలో పారిశుధ్యం లోపించిందని కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే వార్డును అన్ని విధాల ప్రక్షాళన చేస్తామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇర్ఫాన్ ఖాన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని చేయి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీ అందించాలని ప్రతాప్ రెడ్డి కోరారు.

రైలు నుంచి కింద పడి

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** వేగంగా వెళ్తున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి ఒగుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన చర్లపల్లి-ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌ల మధ్య చోటు చేసుకుంది. సికింద్రాబాద్-ఖాజీపేట్ రైలుమార్గంలో కెఎం నెం.213/18-20 వద్ద వేగంగా వెళ్తున్న రైలు నెం: 17202 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నుంచి ప్రమాదవశాత్తు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు కల్గిన ఓవ్యక్తి కిందకు జారిపడగా రెండు కాళ్లు తెగిపోగా స్థానికుల సమాచారంతో చేరుకున్న 108 అంబులెన్సులో గాంధీ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. మృతుడు 5.6 అడుగుల ఎత్తు, చామనఛాయ రంగు ఉంటాడని కుడి వైపు కనుబొమ్మ కింద పుట్టుమచ్చ ఉన్నదని తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని మృతుని వివరాలు తెలిసినవారు సికింద్రాబాద్ రైల్వేపోలీస్ ఇన్‌స్పెక్టర్ సెల్ 8712 658581కి సమాచారం ఇవ్వాలని జిఆర్‌పి పోలీసులు సూచిం చారు.

# రైల్వేవంతెన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుంది

-ఆర్‌ఓబిపై రాజకీయాలు చేయడం తగదు

-మోసపూరిత ప్రచారాన్ని యువత నమ్మవద్దు

-ముత్యాలుయాదవ్ స్పష్టీకరణ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి 2013లో శంకుస్థాపన చేసిందని ప్రారంభోత్సవం కూడా రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తుందని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైల్వేవంతెన పనులు 80 శాతం పూర్తి అయ్యాయని మరో నాలుగైదు నెలల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. వంతెన నిర్మాణంలో భాగంగా గురుకుల్ వైపు అన్ని పిల్లర్లు, శ్లాబుల పనులు పూర్తి చేశారని గేటుకు ఇవతల వైపు పిల్లర్ల నిర్మాణం పూర్తయిందని మరో మూడు శ్లాబులు వేసే పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. గత 13 సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్న వంతెన పనులు గడిచిన 2 సంవత్సరాలలో వేగవంతం చేయగా 80 శాతం వరకు పూర్తి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌ఓబిపైకి సంబంధించిన పెండింగ్ బిల్లులు రెండు కోట్ల వరకు కాంట్రాక్టర్‌కు ఇవ్వడం జరిగిదని, మున్సిపల్ ఎన్నికలు కాగానే పెండింగ్‌లో ఉన్న మరో రూ.4.18 కోట్లు చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఒక వైపు వంతెన పనులు జరుగుతుండగా కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం యువకులను రెచ్చగొట్టి ఆందోళనలను చేయాలని ప్రోత్సహించే పనులు చేస్తున్నారని ఈవిషయాన్ని యువత గమనించాలని ఆయన హితవు పలికారు.

మాజీ ప్రజాప్రతినిధులు గత 15 ఏండ్లుగా పదవుల్లో కొనసాగారని కానీ నిజాయితీగా పని వంతెన పూర్తి చేయించకుండా అడ్డంకులు సృష్టించి ఇప్పుడు సోషల్‌మీడియాలో తామే అంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని ప్రజలు నమ్మరని పని చేసి అభివృద్ధి చూపించే కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ఉంటారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంతెన పూర్తి చేస్తుందని 13 ఏళ్లుగా గేటు అవతల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని మరో నాలుగైదు నెలలు ఆగుతే సమస్య తీరుతుందని, దీనిపై యువత, మహిళలు ఆందోళన చెందకూడదని ముత్యాలుయాదవ్ కోరారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రియల్ ఎస్టేట్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేష్

**ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములు ఆక్రమించి, వెంచర్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ సంస్థల మోసాల పట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ రియల్ ఎస్టేట్ అథారిటీ రేరా చట్టం కొనుగోలుదారులకు రక్షణ కోసం అని, దీనిని సంప్రదించిన తరువాతనే వినియోగదారులు కొనుగోలు చేయాలని అన్నారు. నగరానికి నలుమూలలా ఓఆర్ఆర్ చుట్టూ నిత్యం కొత్త కొత్త రియల్ ఎస్టేట్ సంస్థలు పుట్టుకొస్తున్నాయని, వీరిపట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం కూడా వీరి పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు సంపూర్ణ జ్యోతి, అనిత, శోభ, మహేశ్వరి, కమల, రాజ్యలక్ష్మి, మానస తదితరులు పాల్గొన్నారు.

## అచ్చయ్యనగర్‌లో నాలా ఆధునీకరణ పనులు ప్రారంభం


నాలా ఆధునీకరణ పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు గౌలిపురా డివిజన్ కార్పోరేటర్ ఆలె భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం డివిజన్‌లోని అచ్చయ్యనగర్‌లో సుమారు రూ.21.75లక్షలతో చేపట్టిన నాలా ఆధునీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కోట్లాది రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, సామాజిక భవనాలు, మంచినీటి పైప్‌లైన్, నాలాలు తదితర అభివృద్ధి పనులను స్థానిక ప్రజల, అధికారుల సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. ఇక ముందు సైతం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బస్తీవాసులు సి.శ్రీరాములు, ఐ.శ్రీకాంత్, నేత లు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, జి.రఘుకాంత్, కె.రాజ్ కుమార్, రమేష్ యాదవ్, సిహెచ్.రి సంగ్, హరీష్, ఎస్.రవి పాల్గొన్నారు.

## అప్పులపాలు చేసిన రెండు పార్టీలకు బుద్ధిచెప్పాలి : నాగరాజు


సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

**నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

తెలంగాణను అప్పుల కూపంలోకి నెట్టిన రెండు పార్టీలకు రానున్న పురపాలిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా ఎన్నికల జోనల్ ఇంచార్జ్ డాక్టర్ దాసి నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని పలు మున్సిపాలిటీల పరిధిలో వార్డులలో పర్యటిస్తూ బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ పదేళ్ల పాలించిన బీఆర్ఎస్, రెండేళ్ల పరిపాలించిన కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలుపుతూ కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వుడ్ అభ్యర్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షు లు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ కరుణాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## పేదలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఉపయోగం

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** పేదింటి పిల్లలు వివాహ అవసరాలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ మండలం పరిధిలోని 19 కుటుంబాలకు 1.16వేలు రుపాయలు చొప్పున చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కూతుర్ల కళ్ళలో ఆనందాన్ని నింపడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీ గణేష్ తెలిపారు. అర్హులందరికి పథకాన్ని అందించే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు.

## డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచాం : ఎమ్మెల్యే తలసాని


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగు పరిచామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మోండా మార్కెట్ ప్రధాన రోడ్డుపై 3.50 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. 2014 ముందు నేటికి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడుతుందని తలసాని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించిన నేపథ్యంలో సమస్యలు దాదాపు తీరాయన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** చెట్ల నరికివేత, విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బాచుపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ ఎ.శశిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ అపర్ణ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కోకాకోలా ఇండస్ట్రియల్ ఏరియా, సాయి అనురాగ్ కాలనీ, కావ్య అవెన్యూ, అపర్ణ ప్రాంతం, డాల్ఫిన్ అపార్ట్‌మెంట్లు, అలాగే 11 కేవీ ఏసీ టైర్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కెఆర్‌సిఆర్ హరిత వనం కాలనీ, కెవిఆర్ రెయిన్‌బో కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ అంతరాయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని, పనులు పూర్తయిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

## విత్తనాలు కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీలోకి రావాలి

### -రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి


స్టాళ్లను పరిశీలిస్తున్న రైతు కమిషనర్ చైర్మన్ కోదండరెడ్డి తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

అంతరించి పోతున్న దేశీయ, సాంప్రదాయ విత్తనాలను కాపాడుకుంటూ, వాటి నిర్వహణను కంపెనీలు, కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీ లోకి తీసుకు రావాలని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పిలుపు నిచ్చారు. నేడు బహుళ జాతి కంపెనీలు హైబ్రిడ్ విత్తన వ్యాపారంతో రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తున్నాయి అని సాంప్రదాయ విత్తనాలతో నే వాటికి చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాసుపల్లిలోని ఎర్త్ సెంటర్‌లో సెంటర్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ మూడు రోజుల పాటు నిర్వహిస్తోన్న తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగకు ముఖ్య అతిథి గాహాజరయ్యారు. ఈసందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలు దేశంలో వేల కోట్ల రూపాయలు సంపాదిస్తూ కూడా ఐటీ, మార్కెట్ ఫీజు మినహాయింపు పొందుతున్నాయన్నారు. ప్రభుత్వం నిషేధించిన విత్తనాలను కూడా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాయన్నారు. కలుపు మందులు చాలా విష పూరితమని, అయినా ఎరువుల దుకాణాలలో దొరకడం శోచనీయం అన్నారు. మనకు వనరులు, అవకాశం ఉన్నప్పటికీ సాంప్రదాయ విత్తనాలను పండించడం లేదన్నారు. ఇప్పటికయినా మేల్కొనకపోతే ఒకవంక వాతావరణ మార్పుల దుష్ప్రభావం, మరో వంక బహుళ జాతి కంపెనీల చేతిలో ఇబ్బందుల పాలవుతామని కోదండరెడ్డి హెచ్చరించారు. సాంప్రదాయ విత్తనాల వినియోగానికి, రైతుల హక్కులు కాపాడదానికి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం విత్తన స్టాళ్లను ఆయన ప్రారంభించి సందర్శించారు. ఈకార్యక్రమంలో సిజిఆర్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ ఆహారం లోనే ఆరోగ్యం ఉందని, దురదృష్టవశాత్తు ఆ ఆహారం కల్తీ అయ్యిందన్నారు. రాబోయే తరాల కోసం సాంప్రదాయ విత్తనాలను రక్షి ద్దామని పిలుపు నిచ్చారు. ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడు తూ మానవ సమాజానికి రైతు చేస్తున్న సేవలో విత్తన పండుగ కూడా ఒకటని అన్నారు. గత ఏడాది నిర్వహిం చిన విత్తన పండుగ లో 50 స్టాళ్ల ఏర్పాటు చేయగా, ఈసారి 75 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆహార వ్యవస్థ లో తీవ్ర మైన మార్పులు వచ్చి ప్రపంచ వ్యాప్తం గా జన్యు సంపద ప్రమాదంలో పడిందని, వాటిని కాపా డటమే విత్తన పండుగ ప్రధాన ఉద్దేశ మని పర్యావరణ వేత్త, కార్యక్రమ కన్వీనర్ దొంతి నర్సింహారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యుడు గోపాల్ రెడ్డి, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ కన్వీనర్ జాకోబ్, జిల్లా అటవీ శాఖాధికారి రోహిత్

## 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా బిఎంఎస్ మహాసభలు


భారతీయ మజ్దూర్ సంఘ్ 21వ జాతీయ మహాసభలలో పాల్గొన్న బి ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, జిహెచ్ఎంసి బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ

**చిక్కడపల్లి ఫిబ్రవరి 6 ( ప్రభాతవార్త ) :** భారతీయ మజ్దూర్ సంఘ్ 21వ జాతీయ మహాసభల ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో కార్మికులు అత్యంత కీలకమైన శక్తి గా అవతరించడం ఖాయమని అని బి ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, జిహెచ్ఎంసి బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ తెలిపారు. ఒడిశా రాష్ట్రం పురీలో ప్రారంభమైన మహాసభలో పాల్గొనేందుకు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సభలను కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశంలోని అసంఘటిత రంగ కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈశ్రమ్ పోర్టల్ ద్వారా వారిని ఒకే గొడుగు కిందికి తెస్తున్నామని కేంద్ర మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారన్నారు. కార్మికులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కనీస వేతనాల విధానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం కార్మిక శ్రేయస్సు కోసం పనిచేస్తున్న బీఎంఎస్ వంటి జాతీయ సంఘాల కృషిని కేంద్ర మంత్రి అభినందించారన్నారు. మహాసభల ద్వారా కార్మిక లోకానికి దిశానిర్దేశం చేసే పలు కీలక అంశాలపై చర్చించబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త కార్మిక కోడ్‌లపై , కార్మికులకు బి ఎం ఎస్ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కనీస ఈపీఎఫ్ పెన్షన్ రూ.1000 నుండి రూ. 7500 పెంచాలని,, అదే విధంగా ఈ ఎస్ ఐ సీలింగ్ 21000 నుండి 35000 పెంచాలని ప్రస్తావించారు.

## కేంద్ర బడ్జెట్‌ను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి కనీస బాధ్యత

### - చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణరావు
### -టిఏపిటిబిఏ అధ్యక్షుడు సిఏ చంద్రశేఖర్ వేముల


యూనియన్ బడ్జెట్ 2026 విశ్లేషణ" అంశంపై మాట్లాడుతున్న ప్రముఖ చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణ రావు, చిత్రంలో టిఏపిటిబిఏ అధ్యక్షుడు సిఏ చంద్రశేఖర్ వేముల

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

దేశ భవిష్యత్తు వృద్ధిపై దృష్టితోనే కేంద్ర బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారని ప్రముఖ చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణ రావు తెలిపారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ (టిఏపిటిబిఏ) "యూనియన్ బడ్జెట్ 2026 విశ్లేషణ" అంశంపై సికింద్రాబాద్‌లో స్పీకర్ మీట్ నిర్వహించింది. ఈ మీట్‌కు సీఏ పంకజ్ సంచేటి అధ్యక్షత వహించగా టిఏపిటిబిఏ కార్యదర్శి సీఏ ఆశిష్ జోషి, కోశాధికారి సీఏ సోమేశ్వర్ నేమాని, ఉపాధ్యక్షుడు సీఏ నారాయణ రావు, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు రమణ రెడ్డి, కలహస్తి శ్రీనివాస, వెంకట్‌రామ్, మాజీ అధ్యక్షులు రాందేవ్ భూటాడా, హితేష్ జైన్, రితేష్ మిట్టల్, మహేష్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మురళీ మోహన్ పాలోడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి. భానునారాయణ రావు మాట్లాడుతూ 2047 నాటికి విక్షి త్ భారత్ కోసం ఆకాంక్షను కేంద్ర బడ్జెట్ పునరుద్ఘా టిస్తుందని, కేంద్ర బడ్జెట్ లో నియమాల పాటింపుపై కఠినమైన నిఘా ఉందన్నారు. పన్ను చట్టాల సరళీకరణ మరియు స్పష్టతను కేంద్ర బడ్జెట్ 202627 నొక్కి చె ప్పిందన్నారు. భారతీయ పన్ను వివాద చట్టంపై ఒత్తిడిని తగ్గించేందుకు పెరిగిన వ్యాజ్యాల పెండింగ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని, క్లెయిమ్‌లను వాదించడానికి అవసరమైన పన్ను డిపాజిట్ మొత్తాన్ని తగ్గించడం, అసెస్‌మెంట్ మరియు పెనాల్టీ ప్రొసీడింగ్‌లను ఏకీకృతం చేయడం, పన్ను చెల్లింపుదారులు తిరిగి మూల్యాంకన దశలో నవీకరించబడిన రిటర్న్‌లను దాఖలు చేయడానికి అనుమతించడం ఈ బడ్జెట్ ముఖ్యమైనవని తెలిపారు. చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్‌ను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి కనీస బాధ్యత అని, అది దేశ ఆర్థిక దిశను చూపడమే కాకుండా ప్రభుత్వ ప్రాధాన్యతలను కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. అలాగే, యూనియన్ బడ్జెట్ సరైన విధంగా అమలు చేయడంపై సామాన్య పౌరుల భవితవ్యం ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సీఏ సతీష్ సరాఫ్

## సమాజంలోని ప్రతి వ్యక్తికి విద్య ఎంతో అవసరం

### -రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ


కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ, కాట్ అకాడమీ చైర్మన్ డాక్టర్. మహ్మద్ అన్వర్

**చార్మినార్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతీ వ్యక్తికి విద్య ఎంతో అవసరమని విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలంగాణ రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ అన్నారు. పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కాట్ అకాడమీ ర్యాంకులు సాధించిన విజేతలకు ఆయన మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు చదువు విషయంలో పిల్లలను అన్ని విధాల ప్రోత్సహించాలని, విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కాట్ ఆకాడమీ చైర్మన్ డాక్టర్. మహ్మద్ అన్వర్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే దేనినైనా సులభంగా సాధించవచ్చునని తెలిపారు. సైన్సు రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతోనే కాట్ అకాడమీ పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలను అంతరిక్ష పరిశోధన సంస్థలను తిలకించటానికి తీసుకెళ్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్షదీప్ కళాశాల డైరెక్టర్ అక్రం అలీ, సఫియుల్లా విద్యాసంస్థల డైరెక్టర్ సఫియుల్లా ఎజాజ్‌తో పాటు కాట్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశానికి ఉత్తమ శాస్త్రవేత్తలుగా విద్యార్థులను అందించడమే లక్ష్యం : జయ ప్రకాష్

**అత్తాపూర్ ఫిబ్రవరి6, ప్రభాతవార్త :**



విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి ని వెలికి తీసి భావి భారత శాస్త్ర వేత్తలను అందించాలనేదే తమ లక్ష్యమ ని కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సంకూరి జయ ప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆ పాఠ శాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల కాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞాన సామర్థ్య పరీక్ష ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యా ర్థులను ఆయన అభినందించారు. కాట్ నిర్వ హించిన పరీక్షలలో ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కి చెందిన విద్యార్థి పి.వికాస్ రెడ్డి 7వ ర్యాంక్ సాధించిన హాంకాగ్ స్పేస్ మూజియం ట్రిప్ కు ఎంపిక కావ డం సంతోషంగా ఉదన్నారు. అలాగే విద్యార్థు లు ఇ.మనోజ్ కుమార్ , ఎం.పుష్ప, ఎస్.లస్యా జాతీయ స్థాయి లో 98వ స్థానంలో, ప్రవీణ్ కుమార్ బాలరామ్ 130వ ర్యాంక్ సా ధించి కాట్ అకాడమీ బెంగుళూరులోని ఇస్రో సెంటర్ సందర్శన ట్రిప్‌కు ఎంపికయ్యారన్నారు. వి.ప్రవీణ్ 17వ, కే.శ్రీకాంత్ రెడ్డి 22వ ర్యాంక్‌లతో (కొలకత్తా), కే.ఐశ్వర్య 211వ, ర్యాంక్ రాజీవ్ యాదవ్ 235వ ర్యాంక్ సాధించి హైదరాబాద్‌లోని ట్రిప్‌కు ఎంపికై నట్లు సంకూరి జయ ప్రకాష్ వెల్లడించారు.

## 12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి


వినతి పత్రంతో సిఐటియు నేతలు శ్రవణ్ కుమార్, కిషన్

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** సిఐటియు చాంద్రాయణగుట్ట కమిటీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్మికుల సమావేశం శుక్రవారం బాబానగర్‌లో జరిగింది. సిఐటియు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, సిఐటియు జోన్ కన్వీనర్ ఎస్.కిషన్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి జీ రాంజీ చట్టం, విత్తన బిల్లు చట్టం, ఎల్ఐసిలో 100 విదేశీ పెట్టుబడులు అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారానికై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం చార్మినార్ జోనల్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు.

## డివిజన్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : కార్పొరేటర్ పావని వినయ్ కుమార్


ప్రసంగిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

**చిక్కడపల్లి ఫిబ్రవరి 6 ( ప్రభాతవార్త)** గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించిన జిహెచ్ఎంసి లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ పావని వినయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జి హెచ్ఎంసి అధికారులను, సిబ్బందిని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్లగా ముషీరాబాద్ నియోజకవర్గంలోనే గాంధీనగర్ డివిజన్ అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలిచిందని, అందుకు జిహెచ్ఎంసితో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో తమకు సహకరించారని అన్నారు. రాబోయే రోజుల్లో తమపై మరింత బాధ్యతలు పెరుగుతాయని, అందుకు అనుగుణంగా మారిన జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని నూతన అధికారులు, సిబ్బంది తమకు సహకరించి గాంధీనగర్ డివిజన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గత 5 ఏళ్లలో అధికారులు, సిబ్బంది పై చేసిన ఒత్తిడిని అన్యధా భావించకుండా ప్రజా సేవకు సహకరించిన ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖ అధికారులకు, సిబ్బందికి కార్పొరేటర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు, సర్కిల్ 40, కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఆర్.పుష్పలత, సానిటైసేషన్ డి ఇ భార్గవ్, ఎఈ మల్లికార్జున్, ఇంజనీరింగ్ ఎఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్స్పెక్టర్లు శంకర్, మల్లేష్, యుబిడి సూపర్వైజర్ వంశీ, ఎలక్ట్రికల్ ఎడిఈ శ్రీనివాస్, ఎఈలు, సంతోష్, గోపాల కృష్ణ, అనిల్ కుమార్, రాంకి ఇన్చార్జి సాయి, ఎంటమోలజీ సూపర్వైజర్ రమేష్, స్ట్రీట్ లైట్స్ సిబ్బంది బాలు నాయక్, రాజు మరియు డివిజన్ జిహెచ్ఎంసి జవాన్లు, ఎస్ఎఫ్ఎ లు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఆరు లక్షల విలువైన రాగి వైరు స్వాధీనం


కేబుల్ వైర్లు, బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కుకట్‌పల్లి పోలీసులు సుమారు రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ఒక ద్విచక్ర వాహనం రెండు చరవాణిలు దుండగుల నుండి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఏడు బండిళ్ల కాపర్ ఆర్మర్డ్ కేబుల్స్‌ను దొంగతనం చేసినట్లు కూకట్‌పల్లిలో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఉల్లి కునాల్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులు దొంగతనం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సందర్భంగా ఈనెల 5వ తేదీ కూకట్‌పల్లి పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించారు. వారు మకుట త్రిపుర సైట్‌లో సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేస్తున్నారని తెలిసింది. విచారణ చేయగా వారు నేరానికి పాల్పడ్డామని అంగీకరించారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన రాయదుర్గం ప్రాంతానికి చెందిన సెక్యూరిటీ లఖింద్ర బోరువా( 26) , కోకాపేట ప్రాంతానికి చెందిన సెక్యూరిటీ గార్డు అనుపమ్ గోగోయ్ (26), కోకాపేటకు చెందిన నీతు దాస్(25), కోకాపేటకు చెందిన నబజ్యోతి దాస్(27)లైన నిందితులందరూ అస్సాం రాష్ట్రం నుండి సెక్యూరిటీ విధుల నిమిత్తం హైదరాబా ద్‌కు వచ్చి, నానక్‌రాంగూడ ప్రాంతంలో నివసిస్తున్నారు. మద్యం సేవించడం, ధూమపానం వంటి దురలవాట్లకు బానిసలై, విలాసవంతమైన అవసరాలను తీర్చుకునేందుకు దొంగతనాలకు పాల్పడ్డారు. సెక్యూరిటీ సిబ్బందిని విధుల్లోకి తీసుకునే ముందు పూర్తిస్థాయి విచారణ చేసి, వారి గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా పరిశీలించి భద్రపరుచుకోవాలని కూకట్‌పల్లి పోలీసులు సూచిస్తున్నారు. మరో కేసులో మహ మ్మద్ సల్మాన్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని విచా రించగా తాను డిసెంబర్‌లో ఆంజనేయ నగర్ మూసాపేట వద్ద ఒక ద్విచక్ర వాహనం, ఐదు రోజుల క్రితం మూసాపేటలోని వైనావి హాస్టల్ వద్ద 2 సెల్ ఫోన్లు దొంగతనం చేశాడని గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కోట నీలిమ


చుట్టల బస్తీలో పర్యటిస్తున్న కోట నీలిమ తదితరులు.

**బేగంపేట ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమ అన్నారు. శుక్రవారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని చుట్టలబస్తీలో సనత్‌నగర్ నియోజకవర్గం ఏ బ్లాకు అధ్యక్షుడు త్రికాల మనోజ్‌కుమార్‌తో కల్సి బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను అడిగి సమస్యలు తెల్సుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెల్సుకున్నారు. కార్యక్రమంలో త్రి కాల మనోజ్‌కుమార్, వెంకట్‌లీలా, అఖిల్, బల్వంత్, సలీం, జయ, దుర్గయ్య, వెంకటేష్, ఈశ్వర్, సురేష్, జగదీష్, కృప ఉన్నారు.

## సేవాలాల్ జయంతికి రూ.10కోట్ల నిధులు మంజూరు చేయాలి

### సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్


అభివాదం చేస్తున్న హుస్సేన్‌నాయక్, భాస్కర్‌నాయక్, లాలుప్రసాద్ నాయక్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఈ నెల 15న ఉన్నందున ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులను మంజూరు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ కోరారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సేవాలాల్ గిరి జన మ్యూజియంను నిర్మించాలన్నారు. ప్రభుత్వం గిరిజన లంబాడీల సమస్యల పరిష్కారంలో విఫలమైందని లంబాడీలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సేన నేతలు భాస్కర్ నాయక్, లాలు ప్రసాద్ నాయక్, సుమన్, సోమ్లా, మోహన్, కల్యాణ్ పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని డిసికి వినతి


పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని రాజేంద్రనగర్ డిసి సురేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్.

**నార్సింగి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ సమయంలో అనుమతి పొంది, అమలుకు నోచుకోని సుమారు 100.వరకు వివిధ అభివృద్ది పనులనఉ త్వరగా పూర్తి చేయాలని మాజీ కార్పోరేటర్ బి.సాగర్‌గౌడ్ శుక్రవారం రాజేంద్రనగర్ డిసి సురేందర్‌రెడ్డి, ఇంజనీరింగ్ శాఖ సూపరింటెండెంట్ నరేందర్‌గౌడ్‌లకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కోట్లాది రూపాయల అభివృద్ది పనులకు ఆమోదం తెలుపడం జరిగిందన్నారు. ఇంతలో గ్రేటర్‌లో విలీనం కావడం వలన ఆ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందుకున్న డిసి సురేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా పెండింగ్ పనులను పూర్తి చేస్తామని చెప్పారని సాగర్‌గౌడ్ వివరించారు.


ఎల్లంపేట మున్సిపల్ 22వ వార్డులో వోటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**మేడ్చల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపాలిటీలోని 22వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వరలక్ష్మి అశోక్ గౌడ్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పాటు వార్డు అభివృద్ది కోసం చేయబోయే పనులను ప్రజలకు వివరించారు. ప్రధానంగా రోడ్ల సమస్య, డ్రైనేజీ, తాగు నీటి సమస్యలను పరిష్కరించి వార్డును అభివృద్ది చేస్తామని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి వరలక్ష్మీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, నరేందర్, రామస్వామి, సంతోష్ గౌడ్, శంకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి

**మేడ్చల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన గుంటి నవీన్ (35) శుక్రవారం బుందువుల అంత్రక్రియలకు వెళ్లాడు, తిరిగి బైక్‌పై ఇంటికి వస్తున్న సమయంలో కాళ్లకల్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అతని మృతితో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

## ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు



**మేడ్చల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో బొడ్రాయి పండుగ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో మొదటి రోజు శుక్రవారం ఉదయం బొడ్రాయి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ మణికంఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన సర్పంచ్

**తలకొండపల్లి ఫిబ్రవరి 6,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోనిగట్టు ఇప్పలపల్లి గ్రామసర్పంచ్ భంద్రశేఖర కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిశుక్రవారం కలిశారు. గ్రామంలో ఉన్నటువంటి వివిధ సమస్యల పైన అండర్ డ్రైనేజీ. సిసి రోడ్లు. విలేజ్‌టు విలేజ్ రోడ్లు. గ్రామంలో



గ్రంథా లయం ఏర్పాటు. అసంపూర్తిగా ఉన్న. గ్రామ పంచాయతీ భవనానికి ప్రత్యేక నిధుల గురించి. కేటాయించాలని. కేంద్ర మంత్రి వర్యులు. బి. కిషన్ రెడ్డికి. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రత్యేక నిధులు దేశంలో ఎక్కడైనా ఇవ్వచ్చు కావున .మా గట్టు ఇప్పల పల్లి. గ్రామానికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్లు నిరక్ష్యం వీడాలి

**యాచారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** సమాజంలో విద్య వైద్య సేవలను అందించే ప్రభుత్వ ఉద్యోగులు తీసుకున్న జీతాలకు సార్థకత ఉండాలంటే నాణ్యమైనది అందించాలి అని విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కాళ్ళ జంగయ్య శుక్రవారం అన్నారు. యాచారం ప్ర భుత్వ హాస్పిటల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని నంది వనపర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపరిండెంట్ నవీన్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎంజాల అంజయ్య మాట్లాడుతూ.. నంది వనపర్తి గ్రామానికి చెందిన కందు కూరి కవిత రాత్రి 9గంటలకు పురిటి నొప్పులతో యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. అక్కడ డాక్టర్లు లేరని, అవసరమైన పరికరాలులేవని సిబ్బందితెలపగా దిక్కుతోచనిస్థితిలో ప్రైవేటుహాస్పిటల్లో చూపించుకునే స్తోమత లేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే కన్నీరే మిగిలిందని బాధపడుతూ 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా, అంబులెన్స్ కూడా అందుబాటులో లేక సుమారు 45 నిమిషాలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాత్రి 9గంటల తర్వాత కోటి ఆసుపత్రికి తరలించగా కోటి ఆసుపత్రి వెళ్లే వరకు నిండు గర్భవతి క్షేమంగా ఉందని, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.మండలంలో ఒకే అంబులెన్స్ ఉండడం వల్ల ఒకేసారి రెండు ప్రమాదాలు జరిగితే దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుందని మండలానికి అంబులెన్స్‌లు పెంచాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయి వరకు పెంచడం సంతోషకరమైన విషయమని హాస్పిటల్స్ స్థాయి పెంచిన 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండకపోవడం గమనార్హం అన్నారు.కాబట్టి తక్షణమే ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధుల స్పందించి వారం రోజుల లోపు డాక్టర్లు ఉండేటట్లు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సమస్యను వారంలోపు తీర్చకపోతే యాచారం ప్రభుత్వ హాస్పిటల్ ముందు పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కొంగరి యాదయ్య, ఉపాధ్యక్షులు కొంగరి శివ,ప్రచార కార్యదర్శి పంది వంశీ, ఆటల కార్యదర్శి ఎంజాల అరుణ్, మరియు కార్యవర్గ సభ్యులు మూలి శివ, పంది అంజన్ తదితరులు పాల్గొన్నారు.





నందిగామలో హైస్కూల్ రెండో అంతస్తుకు స్లాబ్ కు సిద్ధం చేస్తున్న కార్మికులు

## రెండవ అంతస్తు నిర్మాణానికి శ్రీకారం

**నందిగామ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్, టిపిసిసి ఓబిసి సెల్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నందిగామ మండల కేంద్రంలో నిర్మి స్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు చక చక సాగుతున్నాయి. మొదటి అంతస్తు స్లాబుపూర్తికాగ శుక్రవారం రెండవ అంతస్తు పిల్లర్స్ నిర్మాణం పనులు మొదలు పెట్టారు. విద్యార్థులకు వచ్చే 2027 విద్యాసంవత్సరం లోపల పూర్తి చేయాలనే సంకల్పంతో నిర్మాణ పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్,ఎఎంసి డైరెక్టర్ సి నర్సింలు, హైస్కూల్ పూర్వ విద్యార్థి జిల్లెల్ల బాల్ రెడ్డితో పాటు పలువురు హైస్కూల్ పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు నిర్మాణపనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



నర్సరి పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

## వేగవంతంగా నర్సరీ పనులు

**పరిశీలించిన సర్పంచ్ చంద్రభూపాల్ రావు**

**కుల్కచర్ల, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** వేగవంతంగా నర్సరీ పనులు చేపట్టాలని పరి శీలించిన సర్పంచ్ చంద్ర భూపాల్ రావు పేర్కొన్నారు .శుక్రవారం మండల పరిధి లోని ముజాహిద్‌పూర్ గ్రామంలో జరుగుతున్న నర్సరి పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ..నర్సరీల్లో నాణ్యమైన విత్తానాలు, వాడి మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.పచ్చదనం ఫరిడవిల్లేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, ఫీల్డ్అసిస్టెంట్ అనంతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**మర్పల్లి , పిబ్రవరి 6, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా క్రిమిసంహారక మందుతాగి ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మృతుడు హరిజన నర్సింలు 46 భార్య లక్ష్మికి ముగ్గురు సంతానం ఇద్దరు కూతుర్లు ఒక్క కుమారుడు ఇద్దరి కూతుర్ల పెండ్లి చేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురై కుటుంబం గడవని దుస్థితి ఎదురైందని వృతుని భార్య తెలిపింది.ఈక్రమంలో గురువారంనాడు పొలంకు పోతానని చెప్పి పొలం వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు తాగి తనకు ఫోన్ చేశాడని తెలిపింది. వెంటనే వెళ్లి తన హర్తను వికారాబాద్ మిషన్‌హస్పిటల్‌కు తరలించగా మెరుగైనా వైద్యం కోసం కేర్ ఆసుపత్రీ నుండి చందానగర్‌లోని పిఆర్‌కే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారము మరణించినట్లు ఫిర్యాదులో పేర్కొనగా మర్పల్లి యస్.ఐఅబ్దుల్ రహూఫ్ ఈ మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## శ్రీశైలానికి పాదయాత్ర చేస్తున్న శివస్వాములు

**దౌల్తాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లిగ్రామానికి చెందిన శివస్వాములు శుక్రవారంరోజు శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్ళారు .గ్రామంలో ఉన్న శివాలయంలో ఆలయ పూజారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడిలతో శ్రీశైలానికి పాదయాత్రగా బయలు దేరారు.ఈ సందర్భంగా శివస్వాములు మాట్లాడుతూ...శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో వెలసిన మల్లీకార్జునస్వామిని దర్శించుకోబోతున్నట్లు వారు తెలిపారు.

## ఎయులో ఘనంగా స్మార్ట్ పవర్థన్ 2 కె 2026 హ్యాకథాన్ ప్రారంభం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త:** వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 30 గంటల ప్రతిష్టాత్మక స్మార్ట్ పవర్థన్ 2కె 2026ను శుక్రవారం ప్రారంభించారు.



అనురాగ్ యూనివర్శిటీలో స్మార్ట్ పవర్థన్ 2కె 2026 హ్యాకథాన్‌ను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కళాశాల ఇంజినీరింగ్ డీన్ విజయ్‌కుమార్ తదితరులు.

ఈ హ్యాకథాన్ కార్యక్రమాన్ని తాడేపల్లి ఇండస్ట్రీ రిలేషన్స్ చైర్మన్ సీతారాం, ఎస్ఐఈపీఎల్ మేనేజింగ్ డైరక్టర్ కులదీప్ మగిరి ప్రారంబించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగం పరిశ్రమల మధ్యన పరస్పర సహకారంతో నూతన ఆవిష్కరణలకు తోడ్పటుఅవుతుందని అన్నారు. విభిన్న శాఖల సమన్వయంతో జరిగే సహకారంతో ప్రాయోగిక నైపుణ్యాల అభివృద్ధికి నాంది అవుతుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ వి. విజయ్‌కుమార్, ఇంజినీరింగ్ హెడ్ టి. అనిల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు

# పేదలనుంచి భూమిలు లాక్కునే ప్రభుత్వలు వచ్చాయి

**యాచారం,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు భూములు పంచేవారని నేడు గత పన్నెండు సంవత్సరాలుగా భూములను లాక్కోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని యాచారం మండల విద్యావంతు లు అభ్యుదయవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాచారం మండలంలో ప్రశాంత వాతావరణంలో పచ్చని పంటపొలాల్లో కళకళలాడే పరిస్థితి నేటికీ కుదిస్తూ వెంచర్లు అనంతరం ప్రభుత్వ భూసేకరణలతో సాగు తగ్గి పూర్తిగా అధోగతి పాలవుతుందని అంటున్నారు. గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఫార్మసిటి పేరుతో వేల ఎకరాల భూసేకరణ జరిగి రైతుల ఆశలను అడియాశలు చేస్తూ వారిని ముప్పు తిప్పలు పెట్టి పరిహారం చాలా తక్కువ డబ్బులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేసిన విష యం మరవకముందే, మొండిగౌరెల్లి మంతన్ గౌరేల్లి నల్లవెల్లి కొత్తపెల్లి గ్రామాలలో భారీ ఎత్తున భూసేకరణకు ప్రభుత్వం అసైన్ భూముల సేకరణ కోసం శరవేగంగా పనులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభు త్వానికి భూముల లాక్కోవాల్సిన అవసరం ఏముందని, గత దివంగత ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నో సందర్భాల్లో పేదల కోసం రెండు ఎకరాల భూమి పంచిన ఘన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ నేడు భిన్నంగా వ్యవహరించడం బాధాకరమంటున్నారు. ఫ్యూచర్ సిటీతో రాష్ట్రంలో ఎం తో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్న ఆనందం ఈ ప్రాంత ప్రజలకు ఉన్న అసైన్ భూములను స్వాధీనం చేసుకుంటుందన్న ఆవేదన మరో వైపు నిరుపేద రైతులను తీవ్ర దిఇబ్బందులకు గురి చేస్తుందని అంటు న్నారు. ప్రభుత్వాలు అసైన్ భూములను లాక్కోవాలని దురుద్దేశం రావడం చాలా బాధాకరమని బతుకుమని ఇచ్చిన భూములను లాక్కోవడం తక్కువ ధరలకు సేకరణ చేసి అధిక ధరలకు విక్రయించే ప్రయత్నం జరగడం వీడ్డరంగా ఉందంటున్నారు. కొత్త పల్లిలో భారీ ఎత్తున భూసేకరణ కోసం భూములను గుర్తించి సర్వే నెంబర్లలో గుర్తులే ఏర్పాటు చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. మొండి గౌరెల్లో పరిశ్రమల పేరుతో అతి తక్కువ ధరకు సాగుభూములను గుంజుకుంటున్నారని ప్రతి రోజు గ్రామపంచాయతీ ముందు ఆ గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమకు పట్టదు అన్నట్టు రెవెన్యూ అధికారులు తమ పని తాము చేసుకుంటూ పోతున్నారని తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆకాశాన్నింటిన భూముల ధరలు పేదోడికి అందనీ ద్రాక్షల మిగిలిపోతుందంటున్నారు. ప్రభుత్వానికి భూమి సేకరించాల్సిన అవసరం ఏముందని పరిశ్రమలు ఏర్పాటు చేసే అవసరం ఏముందని పరిశ్రమలు మారు మూల ప్రాంతాల్లో చేయాలని, పరిశ్రమలు వచ్చేది లేదు పోయేది లేదు కేవలం భూ వ్యాపారం కోసమే ఇలా చేస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. వచ్చే రోజుల్లో భవిష్యత్తులో పేదవాడు కనీసం గజం భూమి కొనలేని పరిస్థితి నెలకొంటుంది అంటున్నారు.ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరిస్తూ తమ స్వార్థం ప్రయోజనాల కోసం భూములను సేకరిస్తూ నిరుపేదలను తీవ్ర ఇబ్బందుల గురిచేస్తూ కక్ష సాధింపుగా భూములు లాక్కోవడం చాలా బాధాకరం అంటున్నారు. ఫ్యూచర్ సిటీలో 24 గ్రామ పంచాయతీలకు రెండు గ్రామపంచాయతీలను మినహాయింపు. వాటిలో కేవలం భూసేకరణ కోసమే అలా చేసినట్లు ఉందని ప్రజలు ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఫార్మాసిటీతో సేకరించిన భూమిలో ఇప్పటికీ ఎల్లాంటి పరిశ్రమలు రాలేదని కేవలం భూవ్యాపారం జరుగుతుందని మిగతా గ్రామాలకు కూడా సేకరించిన భూమి వ్యాపారం కోసం ప్రజలను మోసం చేయరాదని తగిన మూల్యం చెల్లించాల్సిన దగ్గరలో ఉందని హెచ్చరిస్తున్నారు.



పోచారం డివిజన్ నారపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి తదితరులు.

## ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంది

**ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి**

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ నారపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం ఆపార్టీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి శుక్రవారం పరిశీలించారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని అన్నారు. నారపల్లి గ్రామానికి మంజూరైన ఇందీరమ్మ ఇండ్లు చాలా వరకు పూర్తి కావచ్చయని తెలిపారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కేటాయించి ఇళ్లు నిర్మించుకోవడానికి దశలవారిగా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఇందీరమ్మ ఇండ్లు పొందిన వారు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన వారిలో కాంగ్రెస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఏర్ర మాధవితో పాటు ఎ. రాజు తదితరులున్నారు.

# ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**కొందుర్గు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు అనుగుణంగానే నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను చేపడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

శుక్రవారం సాయంత్రం ఆయన మండల పరిధిలోని వెంకిర్యాల వాగుపై 350 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఐలెవెల్ వంతెన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులున్నపటికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆశయంతోనే నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. సదర్ కాంట్రాక్టర్ వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని అయన కోరారు. అందుకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలకు కోటి 50 లక్షలు నిర్మించే ప్రహరి గుడి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. దారి మధ్యలో గల చెక్కలోని గూడా గ్రామం వద్ద సామాజికవేత్త కే.కే కృష్ణ ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ను అయన ప్రారంభించారు. ఆ తర్వాత గంగన్న గూడ గ్రామానికి వెళ్లే దారిలో గల వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వంతెనను నాణ్యతగా సకాలంలో నిర్మించాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కస్తూర్బా పాఠశాల లో చదువుతున్న బాలికలను కోరారు. ఈ ప్రభుత్వం విద్యకి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు సయ్య సాదిక్, దామోదర్ రెడ్డి మల్లేష్ గౌడ్,పురుషోత్తం రెడ్డి,జితేందర్ రెడ్డి,కాశీనాథ్ రెడ్డి జహంగీర్ అంజిరెడ్డి, గోవర్ధన్ గౌడ్ జి.బి.కృష్ణ, రాములు గౌడ్ తోపాటు పలు గ్రామాల సర్పంచులు బోయ రామచంద్రయ్య మోత్కూరు యాదమ్మ అమర్నాథ్ రెడ్డి, యాదమ్మచంద్రశేఖర్ రెడ్డి బేగరి రమేష్ మరాటి రవీందర్ తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వాహణపై అవగాహన శిక్షణ

**ఆమనగల్లు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11న జరగనున్న ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల లో పాల్గొని అధికారులకు శుక్రవారం అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన అవగాహన శిక్షణకు మున్సిపల్ ఎన్నికల జిల్లా ఉప అధికారి శంకర్ నాయక్ హాజరై ప్రిసీడింగ్, అసిస్టెంట్ అసిస్టెంట్ ప్రిసీడింగ్ అధికారులకు పోలింగ్ రోజు వ్యవహరించవలసిన అంశాలు, పలు విషయాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ సందర్భంగా అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



06సిహెచ్‌గూడ02: గోడ పత్రికలు విడుదల చేస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 6,(ప్రభాతవార్త):** ఈనెల 12వ తేదిన దేశవ్యాప్త నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు చట్టం 2005 మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి విబిజి రాంజిగా నామకరణం చేసి పథకానికి నిధుల కోత విధించిది. ఎల్ఐసిలో 100 విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా ఎఐటీయూసీ మిగతా జాతీయస్థాయి సంఘాలన్నీ ఏక తాటిపైకి తేవడానికి పిలుపినిచ్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారని వారి కుటుంబాలకు చితికిపోయేలా కార్పొరేట్ కంపెనీలు బాగుపడేలా కేంద్రప్రభుత్వం ఇష్టానుసారంగా ఈ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి బలవంతంగా అమలు పరచాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలు ఏవి కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక కర్షక రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని రంగాల ప్రజలందరూ కూడా ఈ సమ్మెలో భాగస్వామ్యం అయి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం వీరేష్, ఎండి షబ్బీర్, నాయకులు పాపయ్య, గోపాల్, రవినరసమ్మ, జంగమ్మ ,బాలమ్మ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



12వ వార్డులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సుష్మ దామోదర్ (దాము)

## చేతి గుర్తుకు ఓటేసి గెలిపించండి

**12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుష్మ దామోదర్ (దాము)**

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్తః** కొడంగల్ మున్సిపాలిటీ 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుష్మ దామోదర్ (దాము) కోరారు. శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, 4వ వార్డు అభ్యర్థి నందారం ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు నర్సిములునాయుడు, రాము, సాయి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి అండగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్

**మృతుని కుటుంబ సభ్యుల పరామర్శ**

**తలకొండపల్లి, ఫిబ్రవరి 6,ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీలోని ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన తలకొండపల్లి మనం దినపత్రిక రిపోర్టర్ రాచాలపల్లి రాజు తండ్రి రాచాలపల్లి రాములు (70) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం శుక్రవారం నాడు తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ స్వయంగా గ్రా మానికి చేరుకొని రాచాలపల్లి రాములు మృతి చెందడంతో ఆయనకు ఆత్మశాంతి చేకూర్చాలని,ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రిపోర్టర్ రాజును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం వ్యక్తి గతంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తనవంతుగారూ, రూ.4వేలు,వెల్జల్ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్ తనవంతుగా 50 కేజీల బియ్యం సహాయం,వార్డుమెంబర్ మస్కావెంకటయ్య తనవంతుగా రూ,1000రూపాయలు ఆర్థికసాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ రహీమాన్, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు మస్కా వెంకటయ్య, మాజీ వార్డ్ సభ్యుడు జంగయ్య, డ్రైవర్ ఆర్ శ్రీను, నరసింహ, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

## వనంపల్లిలో మహాపడిపూజ

**జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 06,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలో శుక్రవారం ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి కమ్మరి భూపాలచారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు

## కౌన్సిలర్‌గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



ప్రచారం చేస్తున్న 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి యం.కృష్ణంరాజు

**7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి యం.కృష్ణంరాజు**

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్తః** కొడంగల్ మున్సిపాలిటీ 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి యం.కృష్ణంరాజు అన్నారు. 7వ వార్డు కార్గిల్ కాలనీ, బుల్కాపూర్, ఐనన్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.